దరఖాస్తుల స్వీకరణ

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 24: జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఒప్పంద ప్రాతిపదికన భైంసా బస్తీ దవాఖానలో వైద్యాధికారి(1) పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డీఎంహెచ్‌వో ధన్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీబీఎస్ అర్హత ఉండి తెలంగాణ మెడికల్ బోర్డు రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 26 లోగా జిల్లా వైద్యాధికారి కార్యా లయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తును nirmal.telangana.gov.in నుంచి డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.

మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్స్..

జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని నేషనల్ హెల్త్ మిషన్ కింద కాంట్రాక్టు పద్ధతిలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (15) పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ తెలిపారు. అభ్యర్థులు ఎంబీబీఎస్ తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్, బీఏఎంఎస్ బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్ రిజిస్ట్రేషన్, బీఎస్సీ నర్సింగ్ 2020 అకడమిక్ సంవత్సరం నుంచి పూర్తి చేసిన వారు తెలంగాణ కౌన్సిల్ రిజిస్ట్రేషన్, బీఎస్సీ నర్సింగ్, తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ రిజిస్ట్రేషన్ ఆరు నెలల సీపీఎస్ బ్రిడ్జ్ కోర్స్ ఇగ్నో ద్వారా పూర్తి చేసిన వారు, జీఎన్ఎం తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ రిజిస్ట్రేషన్ ఆరు నెలల సీపీసీఎచ్ బ్రిడ్జ్ కోర్స్ ఇగ్నో ద్వారా పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు nirmal.telangana.gov.in డౌన్‌లోడ్ చేసుకొని మార్చి 2 లోపు జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు.

28న చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపిక

ఖానాపూర్, ఫిబ్రవరి 24: ఈ నెల 28న ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికను అధికారులు నిర్వహించనున్నారు. పార్టీలకతీతంగా 9 మంది కౌన్సిలర్లు చైర్మన్ అంకం రాజేందర్‌పై మూడు సార్లు అ విశ్వాసం పెట్టారు. ఈ నెల 5న మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో రత్నకళ్యాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అవిశ్వాసం నెగ్గిన విషయం తెలిసిందే. కాగా శనివారం చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపికకు 12 మంది కౌన్సిలర్లకు నోటీసులు అందించినట్లు కమిషనర్ టీ. మనోహర్ తెలిపారు. ఎన్నికల సంఘం అదేశాల మేరకు ఈ నెల 28న కొత్త చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక జరుగుతుందని చెప్పారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో సుధాకర్ రెడ్డి

భైంసాటౌన్, ఫిబ్రవరి, 24 : మండలంలోని వానల్‌పాడ్ గ్రా మంలో రూ. 20 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు పను లను శనివారం ఎంపీడీవో సుధాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులను నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆ యన వెంట నాయకులు గణేశ్ పాటిల్, రాంకుమార్, మాజీ ఉప సర్పంచ్ ఈశ్వర్ దగ్డే, రాహుల్, కారోబారి నారాయణ, సీనియర్ అసిస్టెంట్ సురేశ్ చందర్ గౌడ్ తదితరులున్నారు.

ఆధ్యాత్మిక శోభ

- జిల్లాలో వివిధ ప్రాంతాల్లోని ఆలయాల్లో పూజలు, కల్యాణోత్సవాలతో సందడి
- జాతరలకు పోటెత్తిన భక్తులు
- శోభాయాత్రలు, మొక్కుల చెల్లింపు
- బాసర అమ్మవారి సన్నిధిలో మాస పూజ

సోన్, ఫిబ్రవరి 24: సోన్ మండలం కడ్తాల్ గ్రామంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమం రెండో వార్షికోత్సవం శనివారం వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మ కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు రామానందస్వామి ఉదయం స్వామివారికి విశేషపూజలు నిర్వహించి హోమం చేశారు. అనంతరం కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. మండలంలోని కూచన్‌పెల్లి గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 39వ కల్యాణ మహోత్సవానికి డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఆయనను సత్కరించారు. కే.శేఖర్, మేడిపెల్లి మాజీ సర్పంచ్ పద్మకర్, ఈటెల శ్రీనివాస్, నగేశ్, వికాస్ పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షునికి సన్మానం

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 24: నిర్మల్ పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శనివారం నిర్వహించిన కల్యాణ మహోత్సవానికి డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీహరిరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొట్టే శేఖర్, పద్మకర్, గాజుల రవికుమార్, సామ వికాస్, తదితరులు పాల్గొన్నారు.

జాతరకు పోటెత్తిన భక్తులు

కుభీర్, ఫిబ్రవరి 24: మండలంలోని రంజిని జగదాంబ అమ్మవారి జాతరకు భక్తులు పోటెత్తారు. మహారాష్ట్ర సరిహద్దు చుట్టూ ఉన్న గ్రామాలతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలు చేరుకొని జగదాంబ అమ్మవారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా చివరి రోజైన శనివారం ఉదయాన్నే అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన వస్త్రాలను అలంకరించారు. భక్తులు, మహిళలు ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు.

కుభీర్: ఆలయంలో భక్తుల పూజలు

అనంతరం ప్రాంగణంలో అన్న మహా ప్రసాద వితరణ జరిగింది. ఈసందర్భంగా ఆర్‌బీఎస్‌కే వైద్యుడు రాథోడ్ అవినాశ్, ఏఎన్ఎం గల్వే మంగమణి ఆధ్వర్యంలో వేర్వేరుగా ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఆలయ, వీడీసీ కమిటీ అధ్యక్షుడు కోరోల్ల బాలాజీ, ఎంపీటీసీ పంతుల హన్మాండ్లు, మాజీ సర్పంచ్ పంతుల సరస్వతీదేవేందర్, రోహిదాస్, నర్సయ్య, జీ.సాయినాథ్ భక్తులకు ఇబ్బందులు కలుగకండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఘనంగా దత్తసాయి ఆలయ వార్షికోత్సవం

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 24: మండలంలోని మునిపెల్లి గ్రామంలోని శ్రీ దత్తసాయి ఆలయ 9వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సాయి పల్లకీతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, శ్రీసాయి పాటలతో సాయి పల్లకీసేవ శోభాయాత్రను గ్రామంలోని ప్రధాన వీధుల్లో నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. గ్రామ వీడీసీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రారంభమైన మల్లన్న జాతర

ముధోల్, ఫిబ్రవరి 24: మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో శుక్రవారం రాత్రి మల్లన్న జాతర ప్రారంభమైంది. శుక్రవారం రాత్రి మల్లన్న దేవునికి కళ్యాణమహోత్సవం గ్రామస్తుల ఆధ్వర్యంలో వేద పండితులు అంగరంగ వైభవంగా జరిపారు. శనివారం మహిళలు చల్లని అంబళ్లను తీసుకవచ్చారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మల్లన్న దర్శనానికి ఆయా గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లిస్తున్నారు.

బాసర: హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

బాసర అమ్మవారి సన్నిధిలో మాస పూజ

బాసర, ఫిబ్రవరి 24: బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో ప్రతి పౌర్ణమి రోజు నిర్వహించే మాస పూజ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్చకులు ఆలయంలో చతుర్వేద సరస్వతీ మంత్ర సహిత చండీ హోమం నిర్వహించారు. అదే విధంగా ఉదయం 9 గంటల నుంచి గణపతి పూజ, కలశస్థాపన, రక్షాబంధనాలు, మండపారాధన, పుణ్యాహవచనం, దీక్ష సంకల్పంతో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

గజ్జలమ్మ దీక్ష విరమణ

కుంటాల, ఫిబ్రవరి, 24 : మండల కేంద్రంలోని గజ్జలమ్మ ఆలయ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా కొందరు భక్తులు 11 రోజుల దీక్ష చేపట్టారు. వార్షికోత్సవం వేడుకలు ముగిసిన నేపథ్యంలో గురు స్వామి గజేంధర్ ఆధ్వర్యంలో శనివారం దీక్ష విరమణ చేశారు. దీనికి ముందు హుండీ లెక్కింపు ప్రక్రియ పూర్తి చేశారు. కార్యక్రమంలో ఆలయ సమితి సభ్యులు జుట్టు సుధాకర్, లక్ష్మణ్, తాటి శివ, గోపీచంద్, న్యాలకంటి గజ్జారాం, గోవర్ధన్, గణపతి, మహేందర్, భక్తులు ఉన్నారు.

కోర్టులో వైద్య శిబిరం

భైంసా, ఫిబ్రవరి, 24: పట్టణంలోని కోర్టులో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా భైంసా న్యాయమూర్తి దేవేంద్ర బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనంతరం న్యాయవాదులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ కాశీనాథ్, డా. అనిల్, న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోయిడి రఘు, సాయినాథ్, మునీర్, అశోక్, కీర్తి వర్ధన్, సంతోష్, తదితరులున్నారు.



వైద్యులను సన్మానిస్తున్న భైంసా న్యాయమూర్తి దేవేంద్రబాబు

విద్యార్థులకు అవగాహన

భైంసా, ఫిబ్రవరి 24: పట్టణంలోని గోపాల్‌రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ ఆదాయం ప్రధాన భావన అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు జాతీయ ఆదాయ భావనలు, వాటి పరిధి, ప్రాముఖ్యతను వివరించారు. సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులు ఒక లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో డా. వై. వేణు ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ శివ ప్రసాద్, సుభాష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెసర పంట అనుకూలం

దస్తురాబాద్,ఫిబ్రవరి 24: వేసవిలో పెసర పంట సాగు అనుకూలం అని రైతులు పెసర పంటను సాగును చేసుకోవచ్చు దస్తురాబాద్ క్లస్టర్ ఏఈవో జాడి తిరుపతి తెలిపారు.ఫిబ్రవరి మొదటి వారం నుండి వచ్చే నెల మార్చి 15 వేసవి పంటగా పెసర పంటను సాగు చేసుకోవచ్చు అని అన్నారు.ప్రస్తుతం తక్కువ నీటి సౌకర్యం ఉన్న పరిస్థితులలో ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు.వేసవి పంటలకు పెసర రకం డబ్ల్యు.జి.జి 42 అనే రకం అనుకూలంగా ఉందని,ఈ రకం కృషి విజ్ఞాన కేంద్రం పాలెంలో అందుబాటులో ఉందని తెలిపారు.కావాల్సిన రైతులు 9912604549,9494431405 నంబర్లను సంప్రదించాలని సూచించారు.సలహాలు,సూచనల కోసం సంబంధిత వ్యవసాధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు.

ఈ-కేవైసీ చేసుకోవాలి

సోన్, ఫిబ్రవరి 24: రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేసుకుంటేనే పీఎం కిసాన్ డబ్బులు జమవుతాయని డీఏవో అంజిప్రసాద్ తెలిపా రు. సోన్ మండలంలోని పాక్‌పట్ల గ్రామంలో శనివారం రైతులకు అవగాహన కల్పించారు. ఈకేవైసీ చేసుకోకపోతే డబ్బులు జమ కా వని సూచించారు. రైతులకు అందుబాటులో ఉండే మీ సేవ, సీఎస్సీ సెంటర్, ఏఈవోలను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏవో వినోద్, ఏఈవో అశోక్, రైతులు పాల్గొన్నారు.

రేపు పెంబిలో ఈకేవైసీ క్యాంపు

పెంబి, ఫిబ్రవరి 24: పీఎం కిసాన్ ఫథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం పంట పెట్టుబడికి అందిస్తున్న రూ. 6000 పొందాలంటే రైతు తప్పనిసరగా ఈకేవైసీ చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో రైతులకు అవగాహన కల్పించి, కొత్తగా పోడు పట్టాలు పొందిన రైతుల వివరాలను శనివారం ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో సోమవారం క్యాంపు నిర్వహించి పెండింగ్‌లో ఉన్న రైతులకు ఈకేవైసీ చేస్తామన్నారు. అలాగే సమీప సీఎస్సీ సెంటర్‌లో కూడా రైతులు ఈకేవైసీ చేసుకోవాలని సూచించారు. రైతులు పాల్గొన్నారు.

పనులకు భూమిపూజ

పనులకు భూమిపూజ చేస్తున్న జడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి

సారంగాపూర్, ఫిబ్రవరి 24: మండలంలోని మల్లక్‌చించోలిలో గల ఎస్సీ కాలనీలో కొత్తగా నిర్మించనున్న సీసీరోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శనివారం జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి భూమి పూజ చేశారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిధులు వెచ్చిస్తున్నదని తెలిపారు. నాయకులు దశరాథ రాజేశ్వర్, బొల్లోజీ నర్సయ్య, ఓలాత్రి నా రాయణరెడ్డి, షఫీ, లక్ష్మణ్, దాసరి రమేశ్, దాసరి లింగయ్య, పడాల నర్సయ్య పాల్గొన్నారు. మల్లక్‌చించోలి గ్రామానికి చెందిన నవీన్(19) రెండు రోజుల క్రితం దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి శనివారం పరామర్శించారు.

క్రైమ్

చికిత్స పొందుతూ ఒకరి మృతి

అభిలాష్

భైంసాటౌన్, ఫిబ్రవరి, 24: మండలంలోని వానల్‌పాడ్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలపాలైన అభిలాష్ (36) చికిత్స పొందుతూ మృతి చెందాడు. రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన తన స్నేహితుడు ఆనంద్‌తో కలిసి నిర్మల్ నుంచి ద్విచక్రవాహనంపై భైంసాకు వస్తున్న క్రమంలో వా నల్‌పాడ్ శివారు ప్రాంతంలోని సిరి రైస్‌మిల్ వద్ద వంతెనను బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు భైంసా ఏరియా దవాఖానకు తరలించగా, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 10 గంటలకు అభిలాష్ మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మామ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వేర్వేరు చోట్ల ముగ్గురి ఆత్మహత్య

ముధోల్, ఫిబ్రవరి, 24: మండల కేంద్రంలోని కాల్వగల్లికి చెందిన హంగిర్గోల్ల రాము (38) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సాయికిరణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అప్పుల బాధ భరించలేక జీవితంపై విరక్తి చెంది రాత్రి ఇంట్లో నుంచి బయటకు వెళ్లినట్లు తెలిపారు. గ్రామ శివారులోని గణపతి గుట్ట సమీపంలో వ్యవసాయ భూమిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

భైంసాటౌన్, ఫిబ్రవరి, 24: మండలంలోని కామోల్ గ్రామానికి చెందిన సొనారి దేవన్న (55) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 18న ఇంట్లో జరిగిన చిన్న గొడవ కారణంగా, బయటకు వెళ్లిపోయాడు. అప్పటి నుంచి కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. దేవన్న కొడుకు శుక్రవారం తండ్రి ఆచూకీ తెలియకపోవడంపై రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. శనివారం ఉదయం గ్రామ శివారులోని తోటల వైపు నుంచి వాసన వస్తుందని కొందరు చెప్పడంతో వెళ్లి వెతకగా చెట్టుకు ఉరేసుకొని కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాసర, ఫిబ్రవరి 24: మండలంలోని బిద్రెల్లి గ్రామానికి చెందిన కుర్రోడు లోకేష్(22) మతిస్థిమితం సరిగ్గా లేక గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. లోకేశ్ రెండు రోజులుగా కనిపించక పోవడతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదైందని, ఈ క్రమంలో గోదావరి వద్ద శనివారం మృతదేహం లభించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

CHANGE OF NAME

★I, POLSETTI MARIYANRAJU (Old Name), R/o. 26-5-124, Radagambala Basthi, Bellampally-504 251. Changed My Name as POLISETTI MARIYANRAJU (New), S/o. Polisetti Lourdaiah.
NT-311954

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

మైనార్టీలకు కేటాయించాలి

మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

ఖానాపూర్ టౌన్, ఫిబ్రవరి 24: ఖానాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని ముస్లింలకు కేటాయించాలని ఖానాపూర్ మజీద్ కమిటీల అధ్యక్షులు అన్నారు. శనివారం స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ముస్లిం మైనార్టీలకు జనాభా ప్రతిపాదికన వైస్ చైర్మన్‌లను కేటాయించేవారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేయాలని వారు కోరారు. ఈనెల 28న జరిగే చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు ప్రాధాన్యమిస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు దృష్టికి కూడా తీసుకెళ్లనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మహ్మద్ బషీర్, మున్వర్ అహ్మద్‌ఖాన్, సయ్యద్ ఫహీం, అబ్దుల్ సత్తార్, శౌకత్ పాషా, మహ్మద్ అబ్దుల్ ఘనీ, జాఫర్ హుస్సేన్, షేక్ అమెర్, తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభా పోటీల్లో ప్రతిభ

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 24: నిర్మల్ జిల్లాలో ఎస్సీఈఆర్‌టీ ఆదేశానుసారం ఈనెల 20న నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో ప్రతిభ చూపిన జిల్లాస్థాయి విద్యార్థులు శనివారం ఆన్‌లైన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి వినోద్‌కుమార్, సైన్స్ ఫోరం అధ్యక్షులు నారాయణవర్మ, సత్యం, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సుష్మారాణి, గైడ్ టీచర్లు సందీప్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

మొగి పురుగును నివారించాలి

కుంటాల, ఫిబ్రవరి 24: మండలంలోని విట్టాపూర్‌లో ఒక రైతు వరి పంట క్షేత్రాన్ని శనివారం ఏవో సోమలింగా రెడ్డి పరిశీలించారు. ఈ పంటలో మొగి పురుగు ఉధృతిని గుర్తించామని నివారణకు లాండ సిలోత్రిన్‌ను కాస్టోడియా 30 ఎంఎల్, జింక్ సల్ఫేట్ 30 గ్రాములతో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఏఈవో గణేశ్, రైతు హన్మంత్ రెడ్డి ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీపీ రజాక్

భైంసాటౌన్, ఫిబ్రవరి 24: మండలంలోని కుంబి గ్రామంలో శనివారం ఎంపీపీ రజాక్ సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ సహకారంతో దశలవారీగా నిధులు వెచ్చించి గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు పండిత్ రావు, భీమినేని శంకర్, బాలాజీ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ దవాఖానలో సిజేరియన్లు తగ్గించాలి

ఎదులాపురం, ఫిబ్రవరి 24 : ప్రైవేట్ దవాఖానలో సిజేరియన్లు తగ్గించాలని ప్రైవేట్ దవాఖాన స్త్రీ వైద్యనిపుణులకు డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ ఆదేశించారు. శనివారం జిల్లా డీఎంహెచ్‌వో ఛాంబర్‌లో పట్టణంలోని ప్రైవేట్ దవాఖాన మహిళా వైద్యనిపుణులతో సమావేశం నిర్వహించారు. వీలైనంత వరకు సిజేరియన్లు తగ్గించే ప్రయత్నం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రసవాల వివరాలను అన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అలాగే పీసీ, పీఎన్‌డీటీ గర్భస్థ పూర్వ, గర్భధారణ పిండ(లింగ) నిర్ధారణ పరీక్షల యాక్ట్‌పై అవగాహన కల్పించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో ఎంసీహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాధన, ప్రైవేట్ స్త్రీ వైద్యనిపుణులు శ్యామల, రమ, కౌస్తుబా, నీలగుజరాతి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లాస్య నందిత మరణం బాధాకరం

ఖానాపూర్ టౌన్, ఫిబ్రవరి 24: సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణం బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజగంగన్న అన్నారు. తెలంగాణ చౌక్ వద్ద ఆమె చిత్రపటానికి శనివారం పూలమాలలు వేసి పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలిచి, ఎంతో రాజకీయ భవిష్యత్ ఉన్న లాస్య నందిత మరణం పార్టీ శ్రేణులను కలిచి వేసిందన్నారు. ఆమె చిత్రపటం ఎదుట పార్టీ శ్రేణులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. మాజీ జడ్పీటీసీ రామునాయక్, నాయకులు, కార్యకర్తలు శనిగారపు శ్రావణ్, అబ్దుల్ ఖలీల్, వాల్ సింగ్, బీసీ రాజన్న, కొక్కుల ప్రదీప్, కౌట మహేశ్, పుప్పాల

లాస్య నందితకు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మురళి, బల్గం రమేశ్, నేత శ్యాం, కొడారి గోపాల్, రామిడి మహేశ్, సాడిగె ప్రసాద్, మణికంఠ, సుద్దాల మహిపాల్ ఉన్నారు.

బ్యాక్టీరియా వ్యాప్తి నివారించాలి

- డీఏవో అంజిప్రసాద్

సోన్, ఫిబ్రవరి 24: బ్యాక్టీరియా వ్యాప్తి నివారణకు తెగులు సోకిన మొక్కల నుంచి ఆరోగ్యకరమైన పంటకు నీరు పారకుండా చూసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి అంజిప్రసాద్ సూచించారు. సోన్ మండలంలోని వివిధ గ్రామాల్లో రబీలో సాగు చేసిన వరి పంటను శనివారం పరిశీలించారు. వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు, అగ్గితెగులు గమనించి రైతులకు సూచనలు, సలహా